
లాజికల్ డయాగ్రమ్స్-3

లాజికల్ డయాగ్రమ్స్‌పై గతంలో వచ్చిన ప్రశ్నలు

సమాజం, సమాజంలో గల పలు అంశాలపై కనీస పరిజ్ఞానం ఉన్న ఏ అభ్యర్థి అయినా కొంచెం కామన్‌సెన్స్‌తో మార్కులు సాధించే అంశం ఇది.

లాజికల్ డయాగ్రమ్‌లోని రకాలు, వీటిపై వచ్చే వివిధ ప్రశ్నల గురించి గతంలో చర్చించాం. ఇప్పటి వరకు పోటీ పరీక్షల్లో ఈ అంశంపై వచ్చిన ప్రశ్నలను పరిశీలిద్దాం.


1. ఏనుగులు, నక్కలు, జంతువులను కింది వాటిలో ఏ చిత్రం సూచిస్తుంది?



సమాధానం (ఎ)

ఏనుగులు, నక్కలు ఒకదానికి ఒకటి సంబంధం లేనివి. కానీ ఈ రెండూ కూడా జంతువుల్లో భాగమే.


2. కింది లాజికల్ డయాగ్రమ్‌లలో ఏది క్యారెట్, ఆహారం, కూరగాయలను సూచిస్తుంది?



సమాధానం (ఎ)

క్యారెట్‌లన్నీ కూరగాయల్లో భాగం. కూర గాయలన్నీ ఆహారంలో భాగం.


3. కింద ఇచ్చిన వెన్ డయాగ్రమ్‌లలో ఏది కచ్చితంగా సంఘవిద్రోహ శక్తులు, జేబు దొంగలు, బ్లాక్‌మెయిలర్స్‌ను సూచిస్తుంది?



సమాధానం (డి)

జేబు దొంగల్లో కొంతమంది బ్లాక్‌మెయిలర్స్ ఉంటారు. అదేవిధంగా బ్లాక్‌మెయిలర్స్‌లో కొంత మంది జేబు దొంగలు ఉంటారు. ఈ రెండు కుటుంబాలు కూడా సంఘవిద్రోహ శక్తుల్లో భాగమే.


4. పావురాలు, పక్షులు, కుక్కలను కింద ఇచ్చిన ఏ చిత్రం సరిగా సూచిస్తుంది?



సమాధానం (ఎ)

పావురాలు అన్ని పక్షుల్లో భాగం. కానీ కుక్కలు ఈ రెండు కుటుంబాలకు సంబంధం లేనిది.


5. బుధుడు, అంగారకుడు, గ్రహాలను కింది ఏ చిత్రం సూచిస్తుంది?



సమాధానం (సి)

బుధుడు, అంగారకుడు ఒకదానికొకటి సంబంధం లేనివి. కానీ ఈ రెండూ కూడా గ్రహాల్లో భాగమే.



6. త్రిభుజం, చతుర్భుజం, చతురస్రాలను కింది వాటిలో ఏ చిత్రం సూచిస్తుంది?





సమాధానం (సి)

చతురస్రాలన్నీ చతుర్భుజంలో భాగాలు. కానీ త్రిభుజం వీటికి సంబంధం లేనిది.

7. డాక్టర్లు, నర్సులు, మానవులను కింది ఏ చిత్రం సూచిస్తుంది?


(ఎ)  (బి) 


(సి)  (డి) 


సమాధానం (ఎ)


డాక్టర్లు, నర్సులు వేర్వేరు కుటుంబాల వారు. కానీ వీరిరువురు మానవుల్లో భాగం.

8. జీవశాస్త్రం, జంతుశాస్త్రం, వృక్షశాస్త్రాలను కింది ఏ లాజికల్ డయాగ్రమ్ సూచిస్తుంది?


(ఎ)


(బి)


(సి)



(డి)

సమాధానం (బి)


జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం రెండు ఒకదానికొకటి ఏమాత్రం సంబంధం లేనివి. కానీ ఈ రెండూ కూడా జీవశాస్త్రంలో భాగం.

సూచనలు (ప్రశ్నలు 9 నుంచి 13 వరకు)

కింది లాజికల్ డయాగ్రమ్‌లను జాగ్రత్తగా పరిశీ లించి, దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన లాజికల్ డయాగ్రమ్‌ను గుర్తించండి.




9. బాలికలు, ఆటగాళ్ళు, గాయకులు



సమాధానం (సి)

బాలికల్లో కొంతమంది ఆటగాళ్ళు, కొంత మంది గాయకులు ఉంటారు. ఆటగాళ్ళలో కొంతమంది బాలికలు, కొంతమంది గాయ కులు ఉంటారు. అలాగే గాయకుల్లో కొంత మంది బాలికలు, కొంతమంది ఆటగాళ్ళు ఉంటారు.


10. రాష్ట్రం, దేశం, నగరం



సమాధానం (ఎ)

నగరం రాష్ట్రం లోపల ఉంటుంది. రాష్ట్రం దేశం లోపల ఉంటుంది.


11. రాగి, కాగితం, విద్యుత్ వైరు



సమాధానం (డి)

కొన్ని విద్యుత్ వైర్లు రాగితో చేస్తారు. కాగితం అనేది రాగికి గాని, విద్యుత్ వైర్లకు గాని సంబంధం లేని అంశం.


12. ఉపాధ్యాయుడు, పట్టభద్రుడు, ఆటగాడు



సమాధానం (సి)

ఉపాధ్యాయుల్లో కొంతమంది పట్టభద్రులుం టారు. కొంతమంది ఆటగాళ్ళు ఉంటారు. పట్ట భద్రుల్లో కొంతమంది ఉపాధ్యాయు లుంటారు.

13. మహిళలు, ఉపాధ్యాయులు, డాక్టర్లు




సమాధానం (డి)


ఉపాధ్యాయుల్లో కొంతమంది, డాక్టర్లలో కొంతమంది మహిళలు. కానీ ఉపాధ్యా యుడు, డాక్టర్లు అనేవి రెండూ ఒకదానికొకటి ఏమాత్రం సంబంధం లేనివి.

సూచనలు (ప్రశ్న 14, 15లకు)

కింద ఇచ్చిన లాజికల్ డయాగ్రమ్‌లను పరిశీలించి, వాటి కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానం గుర్తించండి.




14. పెన్సిల్, స్టేషనరీ, జీప్



సమాధానం (ఎ)

పెన్సిల్ స్టేషనరీలో భాగం. కానీ జీప్ వీరికి సంబంధం లేని అంశం.

15. కూరగాయలు, వంకాయలు, క్యాలీఫ్లవర్



సమాధానం (డి)

వంకాయలు, క్యాలీఫ్లవర్ రెండూ కూడా కూరగాయల్లో భాగం. కానీ ఈ రెండూ ఒకదానికొకటి సంబంధం లేనివి.